# పుట్టుక నుండి ఆరేళ్ల వరకు - పెరుగుదల మరియు అభివృద్ధి

దయచేసి అడగండి. చిన్నారులు వేచి ఉండలేరు.

Washington State Department of
CHILDREN, YOUTH & FAMILIES

## ఏమిటి

చార్ట్ తల్లిదండ్రుల కోసం రాయబడింది, అయితే యువ చిన్నారుల గురించి తెలిసిన లేదా పని చేస్తున్న ఎవరికైనా ఇది సహాయకారిగా ఉంటుంది.

## ఎందుకు

చిన్నారి దృష్టి, వినికిడి మరియు అభివృద్ధిలో ఉండగలిగే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడంలో ఈ ప్రిస్క్రీన్ చార్ట్ మీకు త్వరిత మార్గంలో సహాయపడుతుంది. చిన్నారిని మొత్తంగా చూడడంలో మీకు చార్ట్ సహాయపడుతుంది. ఆలోచన, సామాజిక నైపుణ్యాలు, మాట్లాడడం మరియు కదలికల కార్యకలాపాల రంగాలలో చిన్నారి అభివృద్ధి కోసం మీరు వీక్షిస్తారు. కొన్ని కదలికల నైపుణ్యాలు (వేళ్లు వంటి) చిన్న కండరాలను, మరికొన్ని (కాళ్లు వంటి) పెద్ద కండరాలను ఉపయోగిస్తాయి. ప్రతి వయస్సులో చిన్నారిలో దృష్టి మరియు వినికిడి కోసం గమనించడం చాలా ముఖ్యమైనది.

ముఖ్యమైనది! మీ చిన్నారి దృష్టి, వినికిడి మరియు అభివృద్ధిని మీరు ట్రాక్ చేస్తూ ఉండడానికి ఈ చార్ట్ ఒక త్వరిత మార్గంగా సహాయపడుతుంది, మరియు అభివృద్ధి పరీక్ష, మూల్యాంకనం లేదా మదింపుగా ఉద్దేశించబడినది కాదు.





## ఎలా

ప్రతి వయస్సు విభాగం ఆ విభాగంలో మొదటి వయస్సు మరియు రెండవ వయస్సు మధ్య కొన్నిసార్లు ఎక్కువ మంది చిన్నారులు చేయగలిగిన కార్యకలాపాలను జాబితా చేస్తుంది. ఉదాహరణకి, 12 నెలల తరువాత, ఎక్కువమంది చిన్నారులు 6 నుంచి 12 నెలల విభాగంలో జాబితా చేయబడిన అన్ని కార్యకలాపాలను చేయగలుగుతారు. అయితే, ఎక్కువ మంది చిన్నారులు 6 నెలల వయస్సులో ఈ కార్యకలాపాలన్నింటినీ చేయలేరు. ప్రతి వయస్సు విభాగానికి ఇదే సత్యంగా ఉంటుంది. అందువలన, ఒక చిన్నారి ఒక వయస్సు స్థాయి ప్రారంభంలో అన్ని కార్యకలాపాలను చేయలేకపోతే చింతించకండి. చిన్నారులు భిన్నమైన స్థాయిల్లో అభివృద్ధి చెందుతుండడం వలన, చిన్నారి ఒక లక్ష్యం వెనుకబడినందుకే ఆందోళన పడకండి.

చిన్నారి వయస్సు కింద మరియు దృష్టి, వినికిడి కింద జాబితా చేయబడిన కార్యకలాపాలను చదవండి. చిన్నారు ఆడుతున్నప్పుడు గమనిస్తూ వినండి. చిన్నారి కార్యకలాపాలు చేయగలరా? ప్రతి కార్యకలాపానికి అవసరమైన సమయం, స్థలం మరియు మెటీరియల్స్‌ను చిన్నారి కలిగి ఉండడం ముఖ్యమైనది. ఉదాహరణకి, మీరు చిన్నారికి పేపర్ మరియు పెన్సిల్ లేదా క్రేయాన్ ఇవ్వకపోతే, ఒక ముఖాన్ని చిత్రించమని చిన్నారికి చెప్పకండి.

మీకు ఉండగలిగే ఏవైనా ఆందోళనలతో చార్ట్‌లో పేర్కొనడాన్ని ఉపయోగించి, అనేక రోజులుగా మీరు చిన్నారిని గమనిస్తూ, వింటూ ఉండాలని కోరుకోవచ్చు. ఒక విభాగం యొక్క అధియ వయస్సు స్థాయిలో ఉన్న చిన్నారి అన్ని కార్యకలాపాలను చేయలేకపోతే, చిన్నారి అభివృద్ధిపై సన్నిహితంగా పరిశీలిస్తున్న నిపుణులతో కుటుంబాలను వారి పరిశీలనలను పంచుకోవచ్చు.

## ఎప్పుడు

చిన్నారి ఆడుతున్నప్పుడు గమనించండి మరియు వినండి. చిన్నారి సాధారణంగా ఉండేదాని కోసం మీరు చూస్తున్నారు. **చిన్నారికి బాగాలేకపోతే, అలసిపోతే లేదా చిరాగ్గా ఉంటే ఈ చార్ట్‌ను ఉపయోగించకండి.**

## తరువాత ఏమిటి

చిన్నారి అభివృద్ధి గురించి మీకు ఆందోళన ఉంటే మీ ప్రాంతంలోని స్థానిక ప్రముఖ Family Resouces Coordinator (కుటుంబ వనరుల సమన్వయకర్త, FRC) పేరు కోసం ఈ ప్రచురణ యొక్క మరొక వైపున జాబితా చేయబడిన Help Me Grow (హెల్ప్ మి గ్రో) Washington నెంబర్‌కు మీరు కాల్ చేయవచ్చు. అంతేకాక, చిన్నారి వైద్యుడు, ఆరోగ్య విభాగం లేదా స్కూల్ డిస్ట్రిక్ట్ కుటుంబాలకు సహాయపడతారు మరియు చిన్నారి అభివృద్ధి, దృష్టి మరియు/లేక వినికిడి యొక్క మరింత సంపూర్ణమైన తనిఖీ చేసే సమీప ఏజెన్సీని మీరు కనుగొనవచ్చు.



## దృష్టి

మీ చిన్నారికి ఇలా చేస్తారా...

- ☐ కంటిలోకి చూడడం (మీ కళ్లవైపు చూడడం)
- ☐ వారి కళ్లతో కదులుతున్న వస్తువును అనుసరించడం
- ☐ వస్తువులను తరుచూ గుద్దుకోకుండా నడవండి లేదా ప్రాకడం
- ☐ రెండు కళ్లు ఉపయోగించి ప్రజలు మరియు వస్తువులను చూడడం
- ☐ (ఆరు నెల వయస్సు తరువాత) సాధారణ దూరంలో వస్తువులను పట్టుకోవడం
- ☐ నీడలలో లేదా భిన్నంగా కనిపించే ప్రాంతాలలో నడవండి లేదా ప్రాకడం (కార్పెట్, టైల్)
- ☐ కళ్లు తిప్పకుండా లేదా వాల్చకుండా ప్రజలు మరియు వస్తువులను చూడడం (9 నెలల తరువాత)
- ☐ స్పష్టంగా ఉన్న కళ్లను కలిగి ఉండండి, ఎరుపు లేదా తడి ఉన్నవి కాదు

## వినికిడి

మీ చిన్నారికి ఇలా చేస్తారా...

- ☐ (టెలిఫోన్, తలుపు తట్టడం, టెలివిజన్) వంటి ఇంటి ధ్వనులకు అవగాహన చూపించడం
- ☐ మరీ పెద్దగా లేదా మృదువుగా కాని స్వరం వాడడం
- ☐ శబ్దం చేసే బొమ్మలతో ఆడడం (ర్యాటెల్స్, బెల్స్)
- ☐ శబ్దాలను అనుకరించడం (1 సంవత్సరం తరువాత)
- ☐ రెండు సంవత్సరాల తరువాత ("ఎస్" లేదా "ఇంగ్")తో ముగిసే కొన్ని పదాలను వాడడం
- ☐ నోటి మార్గదర్శకాలను అనుసరించడం
- ☐ టెలీవిజన్ లేదా రేడియోలో ఓ మాదిరి వ్యాల్యూమ్‌ను నిర్వహించడం
- ☐ కష్టం లేకుండా కథలు, రికార్డులు, లేదా టెలీవిజన్‌ను వినడం
- ☐ (2-1/2 సంవత్సరాల కన్నా పెద్దవారు అయితే) ఎక్కువమంది అర్థం చేసుకొనే వాటిని మాట్లాడడం
- ☐ మరొక గది నుంచి పిలిచినప్పుడు మీ దగ్గరకి రావడం (2 సంవత్సరాల తరువాత)

# పుట్టుక నుండి ఆరేళ్ల వరకు - పెరుగుదల మరియు అభివృద్ధి

దయచేసి అడగండి. చిన్నారులు వేచి ఉండలేరు.

Washington State Department of
CHILDREN, YOUTH & FAMILIES



## తల్లిదండ్రుల కోసం:

ఒక తల్లిదండ్రిగా, మీ చిన్నారి జీవితంలో మీరు అత్యంత ముఖ్యమైన వ్యక్తిగా ఉన్నారు. మీ చిన్నారి గురించి మీకే బాగా తెలుసు. మీ చిన్నారి అభివృద్ధి గురించి మీకు ఆందోళన ఉంటే, మీరు ఒక మూల్యాంకనం కోసం విజ్ఞప్తి చేయవచ్చు. మీకు ఏవైనా ప్రశ్నలు లేదా ఆందోళనలు ఉంటే దయచేసి అడగండి. మీకు సహాయపడే స్థానిక Family Resources Coordinator (కుటుంబ వనరుల సమన్వయకర్త, FRC) పేరు కోసం Help Me Grow (హెల్ప్ మి గ్రో) Washingtonకి కాల్ చేయండి.

## ప్రొవైడర్‌ల కోసం:

చిన్నారులు భిన్నమైన మార్గాల్లో వృద్ధి పెరిగి, అభివృద్ధి చెందుతారు. దయచేసి క్రమం తప్పకుండా వారి చిన్నారుల అభివృద్ధి గురించి కుటుంబాలతో మాట్లాడడానికి ప్రయత్నించండి. వారి చిన్నారి నేర్చుకున్న కొత్త నైపుణ్యాలు, వారి ఉండే ఆందోళనలు ఏమిటి అని వారిని అడగండి మరియు మీ స్వంత పరిశీలనలను పంచుకోండి. వారికి ఆందోళనలు ఉంటే, హెల్ప్ మి గ్రో Wahsington నెంబర్‌కి కాల్ చేయడం ద్వారా మరింత సహాయం మరియు సమాచారాన్ని కుటుంబాలు తెలుసుకోనివ్వండి. వారు కుటుంబాలను వారి ప్రాంతంలోని స్థానిక Family Resouces Coordnator (కుటుంబ వనరుల సమన్వయకర్త, FRC) కి సూచిస్తారు. మీరు FRC ఫోన్ నెంబర్ మరియు పేరు కోసం Help Me Grow (హెల్ప్ మి గ్రో) Washingtonకి కూడా కాల్ చేసి, ఈ సమాచారాన్ని కుటుంబాలతో నేరుగా పంచుకోవచ్చు.

### పుట్టుక నుంచి - 3 నెలలు

మీ చిన్నారి ఇలా చేస్తారా...

- ☐ వారు పొట్టపై ఉన్నప్పుడు వారి తల మరియు ఛాతిని పైకి ఎత్తడం
- ☐ వారి చేతులు మరియు కాళ్లను తేలికగా కదిలించడం
- ☐ వారి తలను అటుఇటు తిప్పడం ద్వారా వారి కదలికలను అనుసరించడం
- ☐ సీసా లేదా రొమ్మును తేలికగా తీసుకొని, చక్కగా చీకడం
- ☐ ఆకస్మిక ధ్వనులకు నివ్వెరపోవడం లేదా ఏడవడం
- ☐ మీవైపు చూడడం, మీ మొహం చూడడం
- ☐ జలజల లేదా కుకూ శబ్దాలు చేయడం
- ☐ మీ నవ్వు లేదా మాటకు స్పందనగా నవ్వడం
- ☐ సుఖంగా ఉన్నప్పుడు తేలికగా ఉండడం

### 3 - 6 నెలలు మీ చిన్నారి ఇలా చేస్తారా...

- ☐ వెల్లికిలా పడుకున్నప్పుడు వారి పాదంతో ఆడడం
- ☐ చేతులతో వారి పొట్టపై పడుకున్నప్పుడు వారి బరువుతో వారి తల మరియు ఛాతిని ఎత్తడం
- ☐ మద్దతు లేకుండా వారి తలను నిటారుగా, స్థిరంగా ఉంచడం
- ☐ పొట్టపై పడుకొని ఇటు తిరిగి మళ్లీ పొట్టపై దొర్లడం
- ☐ వారి స్వంత చేతులతో వాటిని కలిపి తాకుతూ ఆడుకోవడం
- ☐ బొమ్మ కోసం వెళ్లడం
- ☐ అందుబాటులో ఉంచిన బొమ్మను తీసుకోవడం
- ☐ శబ్ధాల వైపుగా వారి తల తిప్పడం
- ☐ అనేకమైన భిన్నమైన శబ్ధాలు చేయడం
- ☐ పెద్దగా నవ్వడం
- ☐ ఇష్టం లేదా అయిష్టాన్ని చూపించడానికి ప్రయత్నించడం

### 6 - 12 నెలలు మీ చిన్నారి ఇలా చేస్తారా...

- ☐ కొంత సహాయంతో నిలబడడానికి వారిని కూడగట్టుకోవడం
- ☐ బొమ్మలతో ఆడుతున్నప్పుడు సహాయం లేకుండా కూచోవడం
- ☐ ఒక చేతి నుంచి మరొక చేతికి వస్తువులను మార్చుకోవడం
- ☐ వారికి వారుగా వేలిని చీకడం
- ☐ బైబై అని ఊపుతూ అనుకరించడం
- ☐ కదలికలు మరియు శబ్ధాలతో వారి అవసరాలను మీకు తెలియచెప్పడం
- ☐ మాట్లాడే శబ్ధాలను కాపీ చేయడం ("బా-బా", "గా-గా")
- ☐ పెద్దవారితో ఆడుతున్నప్పుడు వంతులు తీసుకోవడంఒ (చర్యలు, శబ్ధాలు, లేదా ముఖ కవళికలు)
- ☐ ఒక తేలిక ప్రశ్నను వారు అర్థం చేసుకున్నట్లు మీకు తెలియపరచడం ("నీకు ఇంకా కావాలా?")
- ☐ కొత్తవారి నుంచి తల్లిదండ్రులను తెలుసుకోవడం

### 12 - 18 నెలలు మీ చిన్నారి ఇలా చేస్తారా...

- ☐ ఒక్కరే నడవడం
- ☐ చిన్న వస్తువులను అందుకోవడం (రైజిన్ సైజ్)
- ☐ పాత్రల నుంచి వస్తువులను తీసుకోవడం మరియు లోపల పెట్టడం
- ☐ ఒక వస్తువును మరొక దానిపై ఉంచడం
- ☐ స్పూన్‌తో వారికిగా తినడం
- ☐ "మామా" లేదా "దాదా"కి అదనంగా రెండు లేదా మూడు వేరే పదాలు చెప్పడం
- ☐ పదాలు ఉపయోగించి వస్తువులను అడగడం
- ☐ కప్ నుంచి కొంత కారుతున్నా పట్టుకొని తాగడం(Washington ఎదగడానికి నాకు సహాయం చేయండి)
- ☐ పేరు చెప్పినప్పుడు అనేక విషయాలు లేదా బొమ్మలను చూపించడం

### 18 నెలలు మీ చిన్నారి ఇలా చేస్తారా...

- ☐ వారి చేతితో పట్టుకొని మెట్టు పైకి ఎక్కడం మరియు దిగడం
- ☐ గీయడం (Washington ఎదగడానికి నాకు సహాయం చేయండి)
- ☐ సంగీతానికి అనుగుణంగా వారి శరీరాన్ని కదిలించడం
- ☐ రెండు పదాలను కలిపి చెప్పడం("ఎక్కువ జ్యూస్")
- ☐ ప్రశ్నలు అడగడం ప్రారంభించడం, ("జ్యూస్?", "బై-బై?")
- ☐ కొరుకుతూ వారికి వారుగా శ్యాండ్‌విచ్ తినడం
- ☐ సాక్సులు మరియు షూలను తీసేయడం
- ☐ పెద్దవారితో కలిసి కథల పుస్తకం బొమ్మలు చూడడం (Washington ఎదగడానికి నాకు సహాయం చేయండి)
- ☐ బొమ్మల మధ్య తేలికపాటి ఎంపికలు చేయడం (పజిల్స్ లేదా ట్రక్‌లు)
- ☐ మరొక చిన్నారి ఆటను కాపీ కొట్టడం(ఇసుక పోయడం, బాల్ విసరడం)

### 2 -3 సంవత్సరాలు మీ చిన్నారి ఇలా చేస్తారా...

- ☐ చక్కగా నడవడం, పరిగెత్తడం, ఎక్కడం మరియు కింద కూర్చోవడం
- ☐ 3 లేదా ఎక్కువ వస్తువులను పట్టుకోవడం (Washington ఎదగడానికి నాకు సహాయం చేయండి)
- ☐ వారికిగా వారు స్పూన్ మరియు కప్‌ను ఉపయోగిడం
- ☐ రెండు దశల ఆదేశాలను అనుసరించడం ("పుస్తకం తీసుకో మరియు దాన్ని టేబుల్‌పై పెట్టు")
- ☐ వారి అయిదు లేదా ఆరు శరీర భాగాల పేర్లు చెప్పడం
- ☐ తేలికపాటి సంభాషణలో పాల్గొనడం
- ☐ "ఏమిటి" మరియు " ఏమి చేయాలి" వంటి తేలిక ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం ("భోజనానికి ఏమి కావాలి")
- ☐ వస్తువుల ఉపయోగం గురించి చెప్పినప్పుడు వాటిని చూపించడం ("మీరు దేనితో తాగుతారు?") (Washington ఎదగడానికి నాకు సహాయం చేయండి)
- ☐ తేలిక పనులకు సహాయపడడం (బొమ్మలు తీసుకోవడం)
- ☐ 2-3 పదాలు ఉన్న వాక్యాలను క్రమబద్ధంగా వాడడం

### 3 -4 సంవత్సరాలు మీ చిన్నారి ఇలా చేస్తారా...

- ☐ ఎగరడం, పరిగెత్తడం, విసరడం, ఎక్కడం, చక్కగా బ్యాలెన్స్ చేయడం
- ☐ క్రేయాన్ ఉపయోగించి వృత్తాలు, వరసలు మరియు అడ్డు వరసలు గీయడం
- ☐ ఆట ఆడినట్లుగా బొమ్మలు మరియు ఇతర మెటీరియల్స్ ఉపయోగించడం
- ☐ చదువుతున్నట్లుగా బొమ్మలు పుస్తకాలను ఆస్వాదించడం
- ☐ (వెనుక, కింద, లోపల, పైన) వస్తువులు ఉన్నట్లు చెప్పే పదాలను అర్థం చేసుకోవడం
- ☐ తేలికగా అర్థమయ్యే సంభాషణను ఉపయోగించడం
- ☐ "ఎందుకు" మరియు "ఏమిటి" ప్రశ్నలలను ఎక్కువగా అడగడం
- ☐ ఇతర చిన్నారులతో ఆటలు ఆస్వాదించడం
- ☐ వారి వంతు వరకు కాసేపు వేచి ఉండడం
- ☐ "ఎక్కడ" మరియు "ఎవరు" వంటి తేలిక ప్రశ్నలకు సమాధానమివ్వడం

### 4 -5 సంవత్సరాలు మీ చిన్నారి ఇలా చేస్తారా...

- ☐ (కాళ్లు వంటి) పెద్ద కండరాలను ఉపయోగించి తిరగడం, డ్యాన్స్ చేయడం లేదా ఇతర ఆటలు ఆడడం
- ☐ ఒంటి కాలిపై ఎగరడం
- ☐ ముఖంలాగా కనిపించే ముఖాన్ని గీయడం
- ☐ చిన్న సహాయంతో దస్తులు వేసుకోవడం
- ☐ "ఎమిటి, ఎక్కడ, ఎవరు మరియు ఎందుకు" ఉపయోగించి ప్రశ్నలు అడగడం
- ☐ "ఎస్, జెడ్, థ్, మరియు ఆర్" తప్ప ఎక్కువ సంభాషణ ధ్వనులు చెప్పడం
- ☐ (పెద్దది, చాలా) సైజు మరియు నంబర్ తెలిపే పదాలను ఉపయోగించడం
- ☐ వారి మొదటి మరియు చివరి పేరును చెప్పడం
- ☐ అదే వయస్సు చిన్నారులతో ఆటలు ఆస్వాదించడం

### 5 -6 సంవత్సరాలు మీ చిన్నారి ఇలా చేస్తారా...

- ☐ బాల్ పట్టుకోవడం, విసరడం తన్నడాన్ని ఆస్వాదించడం
- ☐ (ట్యాగ్, టబ్లింగ్, బేస్‌బాల్) పెద్ద కండరాల ఆటలు ఆడుతున్నప్పుడు చక్కటి బ్యాలెన్స్ ఉండడం
- ☐ కత్తెర్లతో కత్తిరించడాన్ని ఆస్వాదించడం
- ☐ బటన్‌లు పెట్టుకోవడం, లాగడం మరియు జిప్ పెట్టుకోవడంతో స్వంతంగా దుస్తులు ధరించడం
- ☐ పదాలు రాయడంలో ఆసక్తి చూపించడం
- ☐ (అదే రకమైన పదాలు మరియు వాక్యాలు) కుటుంబం మాట్లాడినట్లు మాట్లాడడం
- ☐ ఇచ్చిన వరసలో మూడు-దశ ఆదేశాలను అనుసరించడం ("బాల్ తీసుకో, దాన్ని బొమ్మ పెట్టెలో పెట్టు, మరియు టేబుల్ దగ్గరకి రా")
- ☐ వారి పూర్తి పేరు, వయస్సు మరియు లింగాన్ని చెప్పడం
- ☐ (సైమన్ సే, ట్యాగ్) ఇతర చిన్నారులతో ఆర్గనైజ్డ్ ఆటలు ఆడడాన్ని ఆస్వాదించడం


### సంప్రదించండి:

**Washington State Department of Children, Youth & Families Early Support for Infants and Toddlers Program** (వాషింగ్టన్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ చిల్డ్రెన్, యూత్ మరియు ఫ్యామిలీస్ ఎర్లీ సపోర్ట్ ఫర్ ఇన్‌ఫాంట్స్ అండ్ టాడలర్స్ ప్రోగ్రామ్)

PO Box 40970
Olympia, Washington
98504-0970

**esit@dcyf.wa.gov**

**www.dcyf.wa.gov/services/child-development-supports/esit**

**Help Me Grow (హెల్ప్ మి గ్రో) Washington**
Phone: 1-800-322-2588



*DCYF* వివక్షతను చూపించదు మరియు ఏదైనా శారీరక, గ్రాహ్యక లేదా మానసిక వైకల్యం ఉనికి లేదా వెటరన్ స్థాయి, వయస్సు, లైంగిక దృక్పథం, జాతీయ జననం, వైవాహిత స్థితి, ఆచారం, మతం, లింగం, రంగు, జాతీయ జననంతో సంబంధం లేకుండా అందరు వ్యక్తుల కోసం తన కార్యక్రమాలకు సమాన ప్రాప్యతను అందిస్తుంది.

*ఈ ప్రచురణ ఉచిత నకలు ప్రత్యామ్నాయ రూపంలో లేదా భాషలో మీకు కావాలని ఉంటే, దయచేసి DCYF Constituent Relations (DCYF కాంస్టియెంట్ రిలేషన్స్) ను 1-800-723-4831 వద్ద సంప్రదించండి లేదా ఇమెయిల్ చేయండి* **communications@dcyf.wa.gov**.



DCYF PUBLICATION FS_0030 | DEL 11-002 TE (07-2023) Telugu